కూరగాయల ధరలు

శేరిలింగంపల్లి: నల్లగండ్ల మార్కెట్‌లో .. టమాట 30, పచ్చిమిర్చి 40, బెండ 40, కాకర 40, దొండ 40, దోస 40, ఆలు 40, చామ 50, కీర 30, బీర 50, వంకాయ 30, గోకర 50, బీన్స్ 50, బీట్‌రూట్ 60, క్యాప్సికమ్ 60, క్యాబేజీ 30, క్యారెట్ 70, చిక్కుడు 50, ఉల్లి 60(కేజీ), ముల క్కాయలు (1) 30 , క్యాలీఫ్లవర్ (1) 30, సార కాయ (కేజీ) 20, అల్లం 70, వెల్లుల్లి 400.

సర్వేలో నమోదు చేసుకోని వారికి మళ్లీ అవకాశం

కమిషనర్ జ్యోతిరెడ్డి

పటాన్‌చెరు: సమగ్ర కుటుంబ సర్వేలో ఇప్పటివరకు తమ వివరాలను ఇవ్వలేకపోయిన వారు అమీన్‌పూర్ మున్సిపల్ కార్యాలయాన్ని సంప్రదించాలని కమిషనర్ ఎ .జ్యోతి రెడ్డి తెలిపారు. ఇంటింటా సమగ్ర కుటుంబ సర్వే సందర్భంగా కొందరు ఇళ్లల్లో అందుబాటులో లేకపోవడంతో వారి వివరాలను సేకరించలేకపోయామన్నారు. వారికోసం చివరి అవకాశం కల్పించామని తెలిపారు. అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని కిష్టారెడ్డిపేట, పటేల్ గూడ, ఐలాపూర్ ఐలాపూర్‌తండా, సుల్తాన్‌పూర్, దాయర గ్రామాలకు చెందినవారు మున్సిపల్ కార్యాలయానికి ఫోన్ చేసి సర్వేలో పాల్గొనవచ్చని తెలిపారు. 9885465065,9963640541లలో సంప్రదించవచ్చని ఆమె సూచించారు.

జరిమానాలు



గచ్చిబౌలి: ఫుట్‌పాత్‌లపై వ్యాపారం చేస్తున్న వారికి శేరిలింగంపల్లి టౌన్ ప్లానింగ్ అధికారులు జరిమానా విధించారు. కొండాపూర్‌లో కొంత కాలంగా ఫుట్‌పాత్‌పై గ్రానైట్ బండలు ఉంచి వ్యాపారం చేస్తున్నట్లు జీహెచ్ఎంసీ అధికారులు గుర్తించారు. మరోచోట ఇసుక వ్యాపారం చేస్తున్నారు. ఇద్దరికి ఐదు వేల చొప్పున టీపీఎస్ జీషాన్ జరిమానా విధించి వాటిని తొలగించారు.

ఇండియన్ ఫొటో ఫెస్టివల్

జనవరి 5వ తేదీ వరకు కొనసాగింపు

45 దేశాలకు చెందిన 550 మంది ఫొటోగ్రాఫర్‌లు తీసిన 1500ల చిత్రాలు

ఉదయం 10.30 గంటల నుంచి రాత్రి 7గంటల వరకు అందుబాటులో..





మాదాపూర్: ఫొటో ఓ జ్ఞాపకం. గడిచిన సంఘటనలను మన ముందు ఉంచుతాయి. సన్నివేశాలను కళ్లకు కట్టినట్టు చూపుతాయి. నేటికీ ఫొటోలకు ఆదరణ తగ్గలేదు. ప్రముఖ ఫొటోగ్రాఫర్‌లు తీసిన చిత్రాలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ ప్రదర్శనలో 45 దేశాల నుంచి 550 మంది ఫొటోగ్రాఫర్లు 1500కి పైగా చిత్రాలను అందుబాటులో ఉంచారు. భారతదేశం, యూఎస్ఏ, యూకే, దక్షిణాఫ్రికా, ఉజ్బెకిస్తాన్, వెనిజులా, టర్కీ, ఫ్రాన్స్, స్విట్జర్లాండ్, స్వీడన్, స్పెయిన్, సింగపూర్, సైబీరియా, రష్యా, కెనడా, ఫిలిప్పీన్స్, పెరూ, న్యూజిల్యాండ్, నెదర్లాండ్స్, నేపాల్, బంగ్లాదేశ్, జపాన్, ఇజ్రాయెల్, ఇటలీ, ఇండోనేషియా ఫొటోగ్రాఫర్‌లు తీసిన చిత్రాలు ప్రదర్శనలో ఉన్నాయి. కొత్తగా ఫొటోగ్రఫీ నేర్చుకునేవారు వెడ్డింగ్స్, స్టిల్ ఫొటోగ్రాఫర్‌లలు తప్పకుండా చూడాల్సిన ప్రదర్శన అని ప్రముఖులు పేర్కొంటున్నారు. ఫొటోలు తీసే సమయంలో జాగ్రత్తలు, మెళకువలు తెలుపుతున్నారు. కెమెరా వచ్చిన మొదట్లో తీసిన సినీనటులు అమితాబచ్చన్, టాటా, బిర్లా, సినీతారలు, హాలీవుడ్ నటులు, ఆటగాళ్ల ఫొటోలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అలాగే గ్రామీణ ప్రాంతాల ఫొటోలను అద్భుతంగా తీశారు.



ప్రతి సంవత్సరం వస్తా

ప్రతి సంవత్సరం ఫొటోఫెస్టివల్‌ను చూసేందుకు వస్తాను. వచ్చిన ప్రతిసారి కొత్త విషయాలను తెలుసుకుంటున్నాను.ఫొటోలు జ్ఞాపకాలను గుర్తుకు తెస్తాయి. **– ఫొటోగ్రాఫర్ రవి, వెస్ట్ గోదావరి**















ఏబీవీపీ రూపకర్తకు ఘన నివాళి

రాయదుర్గం: ఏబీవీపీ రూపకర్త ప్రొఫెసర్ యశ్వంత్‌రావు ఖేల్కర్‌కు గచ్చిబౌలిలోని హెచ్‌సీయూ క్యాంపస్‌లో అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. శనివారం రాత్రి ఏబీవీపీ హెచ్‌సీయూ శాఖ ఆధ్వర్యంలో క్యాంపస్‌లోని కార్గిల్ చౌక్‌లో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ సెంట్రల్ యూనివర్సిటీల జాతీయ కన్వీనర్ బాలకృష్ణ మాట్లాడుతూ ఖేల్కర్ మార్గంలో పయనిస్తే ఆయనకు నిజమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దేవేందర్, సీనియర్ నాయకులు రితేష్, రాహుల్‌రాథోడ్, పరమేశ్వర్, నాయకులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు



పూజలో పాల్గొన్న కార్పొరేటర్ రోజాదేవి తదితరులు

ఆల్విన్‌కాలనీ: సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా వివేకానందనగర్ డివిజన్‌లోని చైతన్యనగర్ నాగదేవత గుడిలో శివయ్యకు శనివారం 108 కిలోల భస్మంతో అర్చన చేశారు. పూజా కార్యక్రమానికి కార్పొరేటర్ మాధవరం రోజాదేవి హాజరయ్యారు. అదేవిధంగా కూకట్‌పల్లి బాగ్‌అమీర్ నాగదేవత ఆలయంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు, వివేకానందనగర్ డివిజన్ చైతన్యనగర్‌లోని నాగదేవత, సుబ్రహ్మణ్యస్వామి దేవస్థానంలో కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షురాలు విద్యాకల్పన ఏకాంత్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారిని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో సంధ్య, శాలిని, నాగమణి, బాలరాజు, నర్సింగ్‌రావు, అనిల్, మల్లేష్, పవన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన బాలోత్సవ్

గచ్చిబౌలి: సుందరయ్య విజ్ఞాన కేంద్రం గచ్చిబౌలిలో రెండ్రోజుల పాటు నిర్వహించిన బాలోత్సవ్ కార్యక్రమం శనివారంతో ముగిసింది. ఈ కార్యక్రమంలో ఎన్ఐటీ విశ్రాంత ప్రొఫెసర్ కె రాంచంద్రయ్య, సుందరయ్య విజ్ఞాన కేంద్రం కార్యదర్శి పి ప్రభాకర్, శేరిలింగంపల్లి మండల విద్యాధికారి వెంకటయ్య ఆధ్వర్యంలో విజేతలకు సర్టిఫికెట్లు, బహుమతులు అందించారు. కార్యక్రమంలో కేంద్రం ట్రస్ట్ సభ్యుడు ఆర్ సాంబశివరావు, బాలోత్సవ కన్వీనర్ విజయ్‌కుమార్, రవీందర్, అనిల్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పటాన్‌చెరులో ఫ్లైఓవర్ నిర్మించండి

ఆర్అండ్‌బీ చీఫ్ ఇంజనీర్ మధుసూదన్‌రెడ్డికి ఎమ్మెల్యే విజ్ఞప్తి



చీఫ్ ఇంజనీర్ మధుసూదన్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు: జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా పటాన్‌చెరు పట్టణంలో వ్యాపారులకు, స్థానికులకు నష్టం వాటిల్లకుండా ఫ్లైఓవర్ నిర్మించాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్ మధుసూదన్ రెడ్డికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శనివారం హైదరాబాదులోని ఆర్అండ్ బీ కార్యాలయంలో సీఈ మధుసూదన్‌రెడ్డితో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.. ఈ సందర్భంగా నియోజకవర్గంలో చేపడుతున్న జాతీయ రహదారి విస్తరణ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. మియాపూర్ నుండి పటాన్‌చెరు వరకు చేపడుతున్న ఆరు వరుసల జాతీయ రహదారి విస్తరణ పనులు చురుగ్గా సాగుతున్నాయని, విస్తరణ మూలంగా పటాన్‌చెరులో వ్యాపారులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఎమ్మెల్యే ఆయన దృష్టికి తీసుకెళ్లారు. గతంలో ఈ అంశంపై అప్పటి సీఈ గణపతిరెడ్డికి సైతం వివరించగా ఆయన పటాన్‌చెరు పట్టణంలో పర్యటించారని తెలిపారు. రహదారి విస్తరణలో నష్టం కలగకుండా ఫ్లైఓవర్ నిర్మించాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన సీఈ మధుసూదన్ రెడ్డి.. ఈ అంశాన్ని జాతీయ రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ దృష్టికి తీసుకొని వెళ్లి సమస్య పరిష్కారమయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు.

పార్కుల అభివృద్ధికి కృషి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): రామచంద్రాపురం డివిజన్ పరిధిలో పార్కుల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని కార్పొరేటర్ పుష్పనగేష్ అన్నారు. శనివారం రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీసాయినగర్ కాలనీలోని థీమ్ పార్కులో నూతనంగా ఏర్పాటు చేసిన క్రీడాపరికరాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో బస్తీదర్శన్ కార్యక్రమంలో మహిళలు పార్కులో చిన్నారుల కోసం ఆట వస్తువులను ఏర్పాటు చేయాలని కోరారని రూ.15లక్షలతో ఆట వస్తువులను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు శంకర్ యాదవ్, కాలనీవాసులు మహేందర్‌రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, రాజ్‌కుమార్, ప్రకాశ్ పాల్గొన్నారు.

ఘనంగా సుబ్రహ్మణ్య షష్టి



రాయదుర్గం: సుబ్రహ్మణ్య షష్ఠిని పురస్కరించుకొని గచ్చిబౌలిలోని శివసాయి క్షేత్రంలో ప్రత్యేక పూజలు చేశారు. శనివారం ఆలయంలోని గణపతి, కాశీవిశ్వేశ్వరస్వామి, అన్నపూర్ణా దేవికి పూజలు, అర్చనలు, అభిషేకాలు, చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామి, అమ్మవారిని దర్శించుకున్నారు.

వైభవంగా మహా పడిపూజ

పటాన్‌చెరు టౌన్: మండల పరిధిలోని భానూర్ గ్రామంలో రవీందర్ గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన మహా పడిపూజలో కాంగ్రెస్ నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, పార్టీ పటాన్‌చెరు నియోజకవర్గ ఇంఛార్జి కాటా శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ నేత నీలం మధు, సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సుధా గౌడ్, నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ సభ్యులు, యువసేన సభ్యులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకలు

ఆల్విన్‌కాలనీ: ఇంద్రహిల్స్ జెరూసలేం ప్రార్థన మందిరంలో శనివారం క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌యస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్‌రావు విచ్చేసి పాస్టర్లకు తుస్తులు అందజేశారు. కార్యక్రమంలో రాములుగౌడ్, సాయిగౌడ్, చంద్రశేఖర్ గౌడ్, బాలస్వామి, పాస్టర్ సెలెస్, శామ్యూల్, దేవదాస్, గోపి, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు

సాక్షి ఎఫెక్ట్..

గచ్చిబౌలి: ఫుట్‌పాత్ ఆక్రమణలను శేరిలింగంపల్లి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు తొలగించారు. 'సాక్షి'లో ఫుట్ స్పాట్... యథేచ్ఛగా ఫుట్‌పాత్ ఆక్రమణలు అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి జీహెచ్ఎంసీ అధికారులు స్పందించారు. శనివారం కొండాపూర్‌లోని మైహోం రోడ్డులో మాధవ మైల్‌స్టోన్ నుంచి హాఫీజ్‌పేట్ రైల్వే అండర్ బ్రిడ్జి వరకు ఫుట్‌పాత్‌పై ఉన్న ఆక్రమణలు తొలగించారు. ట్రాఫిక్ పోలీసులు, టౌన్‌ప్లానింగ్ అధికారులు ప్రతి శనివారం ఫుట్‌పాత్ ఆక్రమణలపై స్పెషల్ డ్రైవ్ చేపట్టనున్నారు. ఆక్రమణల తొలగింపులో టీపీఎస్‌లు రవీందర్, జీషాన్‌లు ఉన్నారు.





కొండాపూర్‌లోని మైహోం మంగళరోడ్డులో ఫుట్‌పాత్ ఆక్రమణలను తొలగిస్తున్న దృశ్యం

ఆకట్టుకున్న కథక్



శిల్పారామంలో..

మాదాపూర్: కళాకారులు సాంస్కృతిక కార్యక్రమాలతో సందర్శకులను ఆకట్టుకున్నారు. మాదాపూర్‌లోని శిల్పారామంలో నిర్వహిస్తున్న వారాంతపు కార్యక్రమాలలో భాగంగా శనివారం కథక్, వీణ కచేరీ అలరించాయి. డాక్టర్ చంద్రతప సహరాయ్ శిష్యబృందం కథక్ నృత్య ప్రదర్శన నయనానందకరంగా సాగింది. ఇందులో సరస్వతి వందన, శివవందన, తీన్‌తాల్, ధమార్‌తాల్, గంగఅవతరణ, రూపకతాళ్ అంశాలను కళాకారులు సర్వజ్ఞ, శాన్వి, ప్రీతి, వైష్ణవి, ఆరాధ్య, సుభద్ర, త్రిప్తి, నైనిక, అంబిక, అవని తదితరులు ప్రదర్శించారు. మధురిమ, అరుణిమ వీణ కచేరీతో ఆకట్టుకున్నారు.

అన్నమయ్యపురంలో నృత్యార్చన

మాదాపూర్‌లోని అన్నమయ్యపురంలో శ్రీ భాస్కర డ్యాన్స్ అకాడమీ శిష్యబృందం నృత్యార్చన చేశారు. శనివారం అన్నమయ్య స్వరార్చన కార్యక్రమంలో భాగంగా శ్రీ భాస్కర డ్యాన్స్ అకాడమీ గురువు డి.సాతిక శిష్యబృందం వారాహి, అల్లో నేరేల్లో, అష్టలక్ష్మి, గరుడగమన, తిరుతిరు జవరాల, పాట్‌డ్యాన్స్, మహా గణపతిం తదితర సంకీర్తనలకు నృత్యం చేశారు. సంస్థ నిర్వాహకులు కళాకారులను సత్కరించారు.



అన్నమయ్యపురంలో ..

ఖోఖో పురుషుల జట్టు ఎంపిక

కేపీహెచ్‌బీకాలనీ: జేఎన్‌టీయూహెచ్‌లో ఖోఖో పురుషుల జట్టును శనివారం ఎంపిక చేశారు. యూనివర్సిటీ సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రొఫెసర్ దిలీప్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ నల్లగొండ అశోక్ ఆధ్వర్యంలో సెలక్షన్‌ను నిర్వహించారు. డిసెంబర్ 27 నుంచి 31వ తేదీ వరకు సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ తమిళనాడులో జరిగే ఖోఖో ఇంటర్ యూనివర్సిటీ ఛాంపియన్‌షిప్‌లో జేఎన్‌టీయూ జట్టు పాల్గొననున్నట్లు తెలిపారు. వివిధ కళాశాలల నుంచి 180 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.



డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి



రిక్షాపుల్లర్స్ కాలనీలో పర్యటిస్తున్న విద్యాకల్పన

ఆల్విన్‌కాలనీ: వివేకానందనగర్ డివిజన్‌లో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని కాంగ్రెస్‌పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షురాలు విద్యాకల్పన అన్నారు. కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు శనివారం రిక్షాపుల్లర్స్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిధులు మంజూరై నెలలు గడుస్తున్నా అధికారుల నిర్లక్ష్యం వల్ల డ్రైనేజీ సమస్య పరిష్కారం కాలేదన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గణేష్ గౌడ్, అశోక్, జితేందర్, దయాకర్‌రెడ్డి, సంపంగి యాదగిరి, శాలిని, నాగమణి పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు



చెరువులో మందు పిచికారీ చేయిస్తున్న కార్పొరేటర్

ఆల్విన్‌కాలనీ: దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ అన్నారు. శనివారం ఎంటమాలజీ సిబ్బందితో పరికి చెరువులో డ్రోన్ సాయంతో రసాయనాలను పిచికారీ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు తమ వంతు బాధ్యతగా ఇంటి పరిసరాల్లో నీటి నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. వీధుల్లో, కాలువల్లో, చెరువుల్లో చెత్తవేయకుండా సహకరించాలన్నారు. కార్యక్రమంలో పాండుగౌడ్, గుడ్ల శ్రీనివాస్, కరణ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే గాంధీ

ఆల్విన్‌కాలనీ: శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని పలువురికి వైద్య చికిత్స నిమిత్తం మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి 2లక్షల 10 వేల రూపాయల చెక్కులను శనివారం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా క్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

ప్రజాపాలన దినోత్సవం

మియాపూర్: హఫీజ్‌పేట డివిజన్ మదీనాగూడలో శ్రీకృష్ణ యువజన సంఘం, కార్పొరేటర్ పూజితగౌడ్ ఆధ్వర్యంలో ప్రజాపాలన విజయోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా పలు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు మాదకద్రవ్యాలు, మహిళా భద్రత, చిన్నారుల రక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర విజయోత్సవాల కోఆర్డినేటర్ మాజీ ఎమ్మెల్సీ దిలీప్‌కుమార్, టీజీపీఎస్సీ చైర్మన్, టీపీసీసీ సోషల్ మీడియా చైర్మన్ సతీష్‌కుమార్, ఎంబీసీ చైర్మన్ జెరిపాటి జైపాల్, శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జీ జగదీశ్వర్‌గౌడ్, షీ టీమ్స్ సీఐ సునీత పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు, యువకులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని పట్టుబడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో మియాపూర్ సీఐ క్రాంతికుమార్, డీఐ అక్రమ్ బాబా, పోలీస్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్ల పక్కన చెట్లకొమ్మలు.. తొలగించరా..?



మియాపూర్‌లోని శ్రీ కృష్ణకాలనీలో రోడ్ల పక్కన చెట్ల కొమ్మలు



దీప్తిశ్రీనగర్ కాలనీలో..

మియాపూర్: కాలనీ, బస్తీలలో ప్రధానరోడ్ల పక్కన ఎక్కడపడితే అక్కడ చెట్లకొమ్మలు, చెత్తాచెదారం దర్శనమిస్తున్నాయి. విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్లకొమ్మలను నరికివేశారు. ఎప్పటికప్పుడు తొలగించాల్సి ఉన్నా రోడ్ల పక్కన వదిలేశారు. దీంతో స్థానికులు ఇబ్బందులుపడుతున్నారు. రోజులు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మియాపూర్‌లోని దీప్తిశ్రీనగర్, విశ్వేశ్వరయ్య కాలనీ, శాంతినగర్, జనప్రియ వెస్ట్ సిటీ, దత్తసాయి కాలనీ, శ్రీకృష్ణ కాలనీ, న్యూ కాలనీ, లక్ష్మీనగర్ కాలనీ తదితర కాలనీలలో కొంతకాలం కిందట చెట్లకొమ్మలను నరికివేసి రోడ్డుపై పారవేశారు. రోజులు

ఇబ్బందులుపడుతున్న ప్రజలు

గడుస్తున్నా తొలగించడం లేదని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే రోడ్ల ప్రక్కన ఉన్న కొమ్మలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

◆ మియాపూర్‌లోని పలు కాలనీలలో వీధిదీపాలు, వైర్లకు అడ్డుగా ఉన్నాయని విద్యుత్‌శాఖ అధికారులు చెట్లకొమ్మలను తొలగించారు. వాటిని తొలగించకుండా వదిలేయడంతో పేరుకుపోయాయి. దీంతో చుట్టుపక్కల స్థానికులు చెత్తచెదారాన్ని ఆ కొమ్మల వద్ద వేయడంతో చెత్తపేరుకుపోయి పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా మారాయి. అసలే దోమల బెడద.. ఆపై చెత్త పేరుకుపోవడంతో అపరిశుభ్రత తాండవిస్తోంది. అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.







మియాపూర్‌లోని విశ్వేశ్వరయ్య కాలనీలో మియాపూర్ పోలీస్‌స్టేషన్ ఎదుట..